## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:341 | బుధవారం జూలై 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## నేడే భీమవరంలో జగన్ భారీ బహిరంగ సభ

- ఫీడ్ ధరలు తదితర అంశాలపై ప్రసంగించే అవకాశం జగన్
- ఆక్వా రైతులకు మద్దతుగా నిలవనున్న జగన్
- ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- భీమవరం జూలై 14 జనసముద్రం పగో జిల్లా ప్రతినిధి ధనుంజయ్



2లో

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించాలి..

## ఫ్యూచర్ సిటీ-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు

- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ,జూలై14: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.



## ముంచుకొస్తున్న కరువు



ఎల్ నినో ప్రభావం తో తప్పని క్షమం... అదృష్టానికి పరీక్షగా సాగు....అయోమయంలో రైతులు

2లో

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

- ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం
- ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం



వివరాలు 2 లో..

## బిజినెస్ రూల్స్‌లో కీలక సంస్కరణలు



2లో

- క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆగొద్దు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి
- మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

- పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి
- త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

పేజి 2లో ▶



## రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా



2లో

- వైసీపీ ఐదేళ్ల పాలనలో ఖర్చుచేసింది రూ.2 వేల కోట్లే
- కూటమి ప్రభుత్వ హయాంలో రూ.25 వేల కోట్లతో పనులు
- రాయలసీమ ఎత్తిపోతలపై 2020లో ఎన్జీటీ స్టే
- నిధులు కేటాయించకుండా నెల్లూరులో రౌండ్ టేబుల్ డ్రామాలు
- ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం దురదృష్టకరం

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

### రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు

- ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక,

పేజి 2లో ▶



## ఒంటిమిట్టలో మూలవరుల బంగారు కవచాల తయారీకి తితిదే బోర్డు ఆమోదం



తిరుమల: తితిదేలోని వివిధ ట్రస్ట్‌లు, స్కీమ్‌లకు విరాళాలు అందించే దాతలకు కల్పిస్తున్న ప్రివిలేజెస్‌లో పలు మార్పులు చేస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో పాలకమండలి సమావేశం ముగిసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విరాళాల నిర్వహణలో విరాళాల నిర్వహణలో మరింత పారదర్శకత, ఏకరీతి (యూనిఫార్మిటీ) తీసుకురావడానికి తితిదేకు చెందిన అన్ని ట్రస్ట్‌లు, పథకాల దాతలకు కల్పించే ప్రివిలేజెస్‌లో మార్పులు చేపట్టామన్నారు. ఈ కొత్త నిబంధనలు మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు.

పేజి 2లో ▶

# ముంచుకొస్తున్న కరువు

మొదటిపేజీ తరువాయి

(కోహెడ ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ )

తెలంగాణలో పాతిక సంవత్సరాల క్రితం నాటి కరువు పరిస్థితులు తిరిగి తల ఎత్తే విధంగా వాతావరణ పరిస్థితులు మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోహిణి కార్తె ప్రవేశముతోనే తొలకరి వర్షములు కురవాల్సి ఉండగా ఈ సంవత్సరం రోహిణి కార్తిలో రోళ్ళు పగిలే ఎండలు దంచి కొట్టాయి. ఆ తర్వాత మృగశిర కార్తిలోనైనా వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతాంగానికి నిరాశే ఎదురయ్యింది. జూన్ ఆరంభంలోనే తొలకరి వర్షములు కుర్వాల్సి ఉండగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల 15 రోజులు గడిచిపోతున్న సమృద్ధిగా వర్షాలు కురిసిన జాడలేదు. జూన్ మాసంలో తొలకరి వర్షములు ఒక ఒక మోస్తరు గా కురవడంతో రైతులు సాగు పనులు ఆరంభించి ముందుకు వెళ్లారు. దుక్కిలి దున్ని వరి పంటల నిమిత్తం నారు పోశారు. అలాగే మెట్ట ప్రాంతాల్లో పత్తి మొక్కజొన్న ఇతర తృణ ధాన్యములను వేశారు. ఆ తర్వాత వర్షాలు ముఖం చాటి వేయడం, బావుల్లో నీరు అడుగంటడంతో రైతులు ఆందోళనలో పడ్డారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పరిస్థితులు స్పష్టంగా కనిపించడంతో ప్రభుత్వం కరువు హెచ్చరికను జారీ కూడా చేసింది. తెలంగాణలో ఇప్పటికే 20 జిల్లాలకు పైగా తీవ్ర వర్షం నెలకొన్నట్లు సమాచారం. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ ని నో ప్రభావం వల్ల ఋతుపవనాలు బలహీనపడి తీవ్ర వర్షాభావము అధిక ఉష్ణోగ్రతలు సాగునీటి కొరత వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. కరీంనగర్ వరంగల్ నిజామాబాద్ మహబూబ్నగర్ సిద్ధిపేట తదితర జిల్లాలలోని భూగర్భ జల మట్టాలు వేగంగా పడిపోవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్ 1 నుండి జూలై మధ్యనాటికి తెలంగాణలో తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సంస్థ టీజీటీ పిఎస్ లెక్కల ప్రకారం సాధారణ వర్షపాతం 130.3 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా కేవలం 1153 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. జూన్ మాసములో ఇది 12 శాతం వర్షపాతం లోటుగా నమోదయింది. జూలై మాసంలో పదవ తేదీ వరకు 19 శాతం లోటుగా ఏర్పడగా హైదరాబాద్ వంటి నగరాల్లో దాదాపు 28% వర్షపాతం తగ్గింది అలాగే రాష్ట్రములోని 33 జిల్లాలకు గాను 20 జిల్లాలలో తీవ్ర పరుశపాత కొరత ఎదుర్కొంటున్నట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణలో జూన్ 8 నే నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ ఎల్ఈనో కారణంగా ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల అవి ముందుకు సాగకుండా సుదీర్ఘ విరామము తీసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయం సాగు పై దెబ్బ పడటం జరుగుతుంది. వట్టి పోతున్న కార్తులురోహిణి కార్తి ఆరంభము నుండి వ్యవసాయదారులు ప్రారంభించడం సంప్రదాయంగా వస్తుంది. ఈ సమయంలో తలకరి వర్షములకు దుక్కులు దున్నే వ్యవసాయానికి సిద్ధం చేసుకుంటారు. అయితే ఈ సంవత్సరం మే 25న రోహిణి ప్రారంభంతోనే ఎండలు దంచి కొట్టి రోహిణిలో రోళ్లుపగిలే ఎండలు కొడుతాయన్న నానుడి నిజమనే విధంగా తలపించినది. మృగశిరా కార్తి ఆరంభము నుండి వర్షాలు కురవాల్సి ఉండగా తొలకరి వర్షాలు పడి ఆపై ముఖం ఛాజేసాయి. ఆరుద్ర కార్తిక పుష్కలంగా వర్షాలు కూరియడం వలన ఆరుద్ర పురుగులు భూగర్భము నుండి ఉద్భవించి రైతులకు మంచి నేస్తాలుగా భూమిలోని క్రిమి కీటకాలను సంహరించే విధంగా ను, చూడముచ్చటగా ప్రకృతి సౌందర్యానికి ప్రతిబింబంగా ఉండేది. ప్రస్తుతం వర్షాభావము మూలంగా అలాగే పంటలకు వాడే క్రిమిసంహారక మందుల వల్ల ఆరుద్ర పురుగుల జాడ కనుమరుగయ్యింది. ప్రస్తుతం వ్యవసాయదారులు పెద్దపుష్యాలుగా పిలిచేపునర్వసు కార్తీ గత ఆరవ తేదీని ప్రారంభమైన ఇంకా వర్షాల జాడా లేదు. మరో నాలుగైదు రోజుల్లో చిన్న పుష్యాలు గా పిలవబడే పుష్యమీ కార్తి ప్రారంభపు కాబోతున్న వర్షాల జడ లేకపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. ఈ కార్తుల్లో గతంలో ఇప్పటికే సమృద్ధిగా వర్షాలు కురిసి బావుల్లోకి,చెరువుల్లోకి నీరు చేరి ఉండేది.

## కప్పతల్లి ఆట లు

కార్తులు వట్టిపోతుండడంతో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వరుణ దేవుడి కరుణను కాంక్షిస్తూ కప్పతల్లి ఆటలను మొదలుపెట్టారు. గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి గాను ముకుమ్మడిగా వెళ్లి దేవతా ప్రార్థనలను చేయటంతో పాటు తలా బిందెడు నీళ్లను గ్రామీణ దేవతలకు అభిషేకంగా సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. చిన్నపిల్లలు కప్పలు దొరక పట్టి ఒక కర్రకు కట్టి ఇండ్ల ముందరకు వెళ్లగానే ఆ ఇంటిల్లిపాది బిందెడు నీళ్లతో కప్పలపై పోయడం వల్ల వర్షాలు కురుస్తాయని గ్రామీణుల నమ్మకం. ఈ కోవల జిల్లాలోని పలు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు జోరందుకున్నాయి.

## ప్రశ్నార్ధకంగా ఖరీఫ్ సాగు

ఎల్ నీ నో ప్రభావం వలన ఖరీఫ్ సాగు ప్రశ్నార్ధకంగా మారడంతో రైతులు తల పట్టుకుంటున్నారు. సాధారణ రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణ లక్ష్యం 66 లక్షల ఎకరాలు కాగా ప్రస్తుతం కేవలం 6.4% ఎకరాల్లో మాత్రమే నాట్లు పడ్డాయి. ముఖ్యంగా సిద్ధిపేట కరీంనగర్ జిల్లాలో ప్రతిసారి ముందు భాగములో ఉన్న ఈసారి వరి నాట్లలో వెనుకంజలో ఉంది. గత కర్రీ లో 70 లక్షల విస్తీర్ణం లో రాష్ట్రవ్యాప్తంగా వరి సాగు అవ్వగా ఈ ఏడాది ఎల్ ని నో దిర్రత వల్ల అది కేవలం 30 నుండి 40 లక్షల ఎకరాల వరకే పరిమితం కానుందని ప్రభుత్వ అధికారులు అంచనా వేస్తున్నారు. మెట్ట పంటల విషయానికి వస్తే ఈ సాగు గణనీయంగా దెబ్బతినే ప్రమాదము ముంచుకొస్తున్నది. ఇప్పటికే తొలకరి వర్షాలకు పత్తి మొక్కజొన్న గింజలను నాటిన అవి మొలకెత్తే దశలోనే తిరిగి ఎండలకు దెబ్బతినడం తో రైతుల దిగాలు పడుతున్నారు. రాష్ట్రంలోని మొత్తం సాగు భూముల్లో ఇప్పటివరకు కేవలం 38 శాతం భూముల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల జలాశయాల్లో నీరు అడగడం, వ్యవసాయ బావుల్లోని నీరు పాతాళానికి చేరటం తో పంటలకు నీటి సమస్య తల ఎత్తే ప్రమాదం లేకపోలేదని ఆందోళన చెందుతున్నారు. గత పాతిక సంవత్సరముల నుండి వర్షములు అనుకూలత వల్ల పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా గడపతున్న సందర్భంలో వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో వ్యవసాయం లాటరీ గా మారి రైతుల అదృష్టానికి పరీక్షగా మారిన పరిస్థితులు తిరిగి పునరావృతం కాబోతున్నయని రైతులు ఆందోళన చెందతన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ రంగం దెబ్బ తినకుండా రైతుల ఆర్థిక పరిస్థితి దిగజారకుండా అధిక నీటి వినియోగం అయ్యే వరి పంటలకు బదులుగా నీటి ఎద్దడిని తట్టుకొనే పంటలను పండించాలని ప్రభుత్వం రైతులకు సూచిస్తున్నది. ఇప్పటికే వ్యవసాయాధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు అందిస్తున్నారు. తృణ ధాన్యముల పంటలతోపాటు, వేరుశనగ, మొక్కజొన్న, ప్రత్తి పంటలను వేసుకోవాలని, అలాగే డ్రిప్ ఇరిగేషన్ విధానముగా నీటిని వృధా కాకుండా వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర బలహీన వర్గాల శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఇటీవల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫామాయిల్ పంటలను పండించాలని సూచించారు. నీటి ఎద్దడిని తట్టుకోవడంతోపాటు ఈ ప్రాంతంలోని నర్మెట్టలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీని నిర్మించిన దృష్ట్యా పంట విక్రయాలు సునాయాసంగా చేసుకోవచ్చు అని చెబుతున్నారు. ప్రస్తుత ఎల్ ని నో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా గోచరిస్తున్నందున ఫామ్ ఆయిల్ పంటలను ప్రోత్సహించిన చిన్న గ్రామాల కు ఐదు లక్షల మేరకు పెద్ద గ్రామాలకు 10 లక్షల మేరకు తన నిధుల నుండి పారితోషికాలను అందించనున్నట్లు వెల్లడించారు. మొత్తం మీద ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల మూలంగా రైతులు తగు జాగ్రత్తలతో వ్యవసాయం సాగు చేయాల్సిన పరిస్థితులు స్పష్టంగా గోచారిస్తున్నాయి. ఇప్పటికైనా వరుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడితే రభీ సీజన్లోనైనా రైతులు ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది.

# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

మొదటిపేజీ తరువాయి

పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం లోమంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమైఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతరపరిశ్రమలతోవరంగల్కీలకనగరంగాఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలోఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగావరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలనిభావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణసంస్థలు (ఈ÷క్ష)నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైనప్రతిపాదనలుసమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలోనల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీకె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలుఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు.

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన

# మంత్రి కందుల దుర్గేష్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు..

## ఒంటిమిట్టలో మూలవరుల బంగారు కవచాల తయారీకి తితిదే బోర్డు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే వివిధ ట్రస్ట్‌లు, పథకాలకు విరాళాలు అందించిన దాతలకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రివిలేజెస్ యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

తితిదే బోర్డు సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలు..

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయ మూలవరులకు బంగారు కవచాల తయారీకి తితిదే ట్రెజరీలోని కిలో బంగారం వినియోగించుకునేందుకు ఆమోదం

రూ.6.31 కోట్లతో తిరుమలలో ఎస్ఎస్‌డీ టోకెన్లు కలిగిన భక్తులు వేచి ఉండేందుకు ఆళ్వార్ ట్యాంక్ సమీపంలో శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు టెండర్లకు ఆమోదం

తిరుమలలోని కుమారధార, పసుపుధార డ్యామ్‌లు మరింత పటిష్ఠంగా ఉండేందుకు డబుల్ లేన్ వంతెన నిర్మాణానికి రూ.2.77 కోట్లు మంజూరుకు ఆమోదం

ఎస్వీ మ్యూజియంలో 12 ఏళ్లు పైబడిన సందర్శకులకు ప్రవేశరుసుం రూ.50గా (+టూతో కలిపి) నిర్ణయం. మ్యూజియం నిర్వహణ బాధ్యతలను టాటా సంస్థ ద్వారా నిర్వహించేందుకు ఆ సంస్థను కోరాలని నిర్ణయం

భక్తుల భద్రత దృష్ట్యా తిరుమల, తిరుపతిలోని తితిదే ఆలయాలు, విశ్రాంతి భవనాల్లో అగ్నిమాపక వ్యవస్థల సమగ్ర నిర్వహణ కోసం రూ.2.35 కోట్లతో నిర్వహణ పనులను నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం.

తిరుమలలోని టీబీసీ, ఏటీసీ విశ్రాంతి భవనాల వద్ద ఉన్న 12 పాత భవనాలను తొలగించి, వాటి స్థానంలో దాతల సహకారంతో నూతన భవనాలు నిర్మించేందుకు నిర్ణయం

2027 ఏడాదికి సంబంధించి శ్రీవారి క్యాలెండర్లు, డైరీలు ముద్రించేందుకు నిర్ణయం. డైరీలు 10 లక్షలు, 12 పేజీల క్యాలెండర్లు 13.50 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు 75 వేలు ముద్రించేందుకు ఆమోదం.

తితిదే క్యాంటీన్ల విభాగంలో ఉన్న 65 సర్వర్ల పోస్టులను క్యాటరింగ్ సూపర్‌వైజర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయం.

## నేడే భీమవరంలో జగన్ భారీ

# బహిరంగ సభ

మొదటిపేజీ తరువాయి



మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి నేడు భీమవరం పట్టణానికి రానున్నారు. ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు మద్దతుగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు.

ఈ సందర్భంగా ఆక్వా రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై జగన్ మాట్లాడే అవకాశం ఉంది. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్వా రంగానికి తగిన ప్రోత్సాహం అందడం లేదని ఆరోపిస్తూ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

జగన్ పర్యటన నేపథ్యంలో భీమవరం పట్టణంలో పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేపట్టాయి. సభకు పశ్చిమ గోదావరి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పోలీసులు భీమవరం పట్టణంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు సభా ప్రాంగణంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బిజినెస్ రూల్స్‌లో

# కీలక సంస్కరణలు

మొదటిపేజీ తరువాయి



**అమరావతి, జూలై 14 :**

ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అనుసంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వీటి రీ డ్రాఫ్ట్ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ శాఖల పౌరసేవలు, యూరియా లభ్యతపై సమీక్షించారు. ప్రతీ అర్జీదారుకూ తగిన సమాధానం ఇవ్వాలని, ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**దేవాలయాల సమగ్ర అభివృద్ధి**

రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని, సరైన ప్రణాళికల ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. దేవాదాయశాఖలో ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మికతను, పర్యాటక కార్యకలాపాలను పెంచాలన్నారు. దేవాలయాలను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలని స్పష్టం చేశారు. అగ్నిమాపక శాఖలో సేవల ప్రమాణాలను పెంచాలని, రైతులకు అవసరమైన యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదేశించారు.

**భూ వివాదాల పరిష్కారం**

గత పాలనలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ కింద పెట్టి వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఇప్పటివరకు 27 లక్షల మందికి పాసుపుస్తకాలు అందించామని, ఇంకా 72 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందన్నారు. శెట్టిపల్లి భూ వివాదాన్ని పరిష్కరించడం ద్వారా రైతుల సమస్యలు తీరడంతో పాటు రూ.900 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి వచ్చిందని వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

**మానవతా దృక్పథం**

పీజీఆర్ఎస్‌తో పాటు వచ్చే ప్రతి ఫిర్యాదును మానవతా కోణంలో వేగంగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రొటీన్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తేనే ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ రూపొందించిన 'గవర్నెన్స్ దట్ నెవర్ స్లీప్స్' మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమీక్షలో మంత్రి పార్థసారధి వర్చువల్‌గా పాల్గొనగా, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 14 :**

రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ ప్రాజెక్టులపై వైసీపీ రోజుకో డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. 2020లోనే రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఎన్జీటీ స్టే విధిస్తే, అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఆ స్టేను ఎందుకు వెకేట్ చేయించలేదని ప్రశ్నించారు. సీమకు తీరని ద్రోహం చేసిన వైసీపీ నేతలకు ఆ ప్రాంతం పేరు ఎత్తే అర్హతే లేదని ధ్వజమెత్తారు.

**కూటమి ప్రభుత్వ నిధుల వరద**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసింది కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమేనని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లోనే సుమారు రూ.25 వేల కోట్లతో పనులు చేపడుతోందని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు ఎన్టీఆర్ హయాంలో నిర్మించినవేనని, అవి టీడీపీ బ్రాండ్ అని గుర్తుచేశారు. జగన్ పాలనలో సాగునీటి రంగం పూర్తిగా నిర్వీర్యమైందని, 102 ప్రాజెక్టులను జీవో 365 ద్వారా రద్దు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచి చివరి భూములకు నీరందిస్తోందని వివరించారు.

**రాజకీయ నిరుద్యోగుల సభ**

నెల్లూరులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పెట్టుకున్న వైసీపీ రాజకీయ నిరుద్యోగుల సభ మాత్రమేనని చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాలువల్లో పూడిక తీయకుండానే దొంగ బిల్లులు చేసుకున్న వ్యక్తి ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నేతలకు నిజంగా ఆత్మవిమర్శ చేసుకోవాలని ఉంటే నెల్లూరులో కాదు, తాడేపల్లి ప్యాలెస్‌లో రౌండ్ టేబుల్ పెట్టుకోవాలని హితవు పలికారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వని చరిత్ర జగన్ ది అని విమర్శించారు.

**ప్రాంతీయ విద్వేషాలు తగవు**

రాయలసీమ, ఉత్తరాంధ్ర పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ ప్రయత్నించడం దురదృష్టకరమని చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నెల్లూరు జిల్లాకు సోమశిల, కండలేరు జలాశయాలను అందించిన ఘనత టీడీపీదేనన్నారు. దేశంలోనే అత్యంత ధనవంతులైన రాజకీయ కుటుంబాల్లో జగన్ కుటుంబం ఒకటని ఆరోపించారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుతో నిత్యం రాజకీయం చేయడం మానుకోవాలని, గత పాలనలో చేసిన పాపాలపై జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 14, 2026:**





జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ --సెర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ --సెర్ప్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు కాని మహిళలకు యూనిఫాం చీరలు పంపిణీ చేసినట్లయితే, వారిని గుర్తించి వెంటనే సంబంధిత స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. స్త్రీ నిధి బ్యాంక్ లింకేజీ కార్యక్రమానికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని, రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిరర్థక ఆస్తులు సున్నా స్థాయిలో ఉండేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. అన్ని రకాల పొదుపు, రుణ కార్యకలాపాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో సెర్ప్ సిబ్బంది భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీకరణ పథకం క్రింద ప్రతి కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కనీసం ఇద్దరు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ--సెర్ప్ అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కో- ఆర్డినేటర్లు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డు పెట్టినప్పటికీ ఆక్రమణకు గురవుతున్న హరినాథ్ బాబా దేవాలయం భూమి

**•దేవాలయ సిబ్బంది అసమర్థతే కారణం.**

**జన సముద్రం న్యూస్ జూలై 14 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం పట్టణంలో
డాక్టర్ సుబ్బరాజు గారి ఆస్పత్రి పక్కన శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవాలయానికి చెందిన సుమారు 50 లక్షల రూపాయలు విలువ చేసే బాబా గారి స్థలం ఉన్నది. ఆ విలువైన భూమి ఆక్రమణకు గురికాకుండా ఆ ప్రదేశంలో దేవస్థానం వారు గతంలో పాలకవర్గం వారు హెచ్చరికబోర్డుకూడా పెట్టి0చడం గత తొమ్మిది 9 సంవత్సరాలుగా ఆక్రమణకు గురికాకుండాఉంది అధికారుల అలసత్వం వల్ల
హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ ఆక్రమణదారులు బరితెగించి బోర్డును తొలగించిఆస్థలం లోటెంట్ వేయగలిగారంటే అధికారుల సపోర్టు ఉందేమోనని భక్తులు అభిప్రాయపడుతున్నారు.
దేవాలయ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విలువైన దేవాలయ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.





భద్రాచలం గొల్లగట్ట రోడ్డులో రూపా స్కూల్ ప్రక్కన కోట్లాది రూపాయల విలువ చేసే శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానం భూమి ని సుమారు 51 మంది ఆక్రమించుకొని పక్కా భవంతులు నిర్మించుకోవడం జరిగింది. న్యాయస్థానాలలో దేవాలయానికి అనుకూలంగా తీర్పులు వచ్చినప్పటికీ, ఆక్రమణదారుల నుండి మార్కెట్ రేట్ ప్రకారం దేవాదాయ శాఖ వారు సొమ్ములు వసూలు చేయలేకపోవడంతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ,



కమిషనర్ దేవాదాయ శాఖ వారు వెంటనే స్పందించి హరినాథ్ బాబా వారి ఆస్తులను కాపాడాలని ఆక్రమణదారుల నుండి మార్కెట్ రేట్ ప్రకారం సొమ్ములు వసూలు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# నేరాల నియంత్రణపై నిరంతర నిఘా కొనసాగించాలి

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 14**







మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ అధ్యక్షతన జూన్--2026 నెలకు సంబంధించిన జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ ఎస్డీపీఓలు, జిల్లాలోని సీఐలు, ఎస్హెచ్ఓలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తు కేసులు, నేరాల నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, దర్యాప్తు నాణ్యత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల్లో, ముఖ్యంగా నిందితులు ఇంకా అరెస్టు కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ అరెస్టులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి కేసు దర్యాప్తును వేగవంతం చేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని గ్రేవ్ కేసులు, పెండింగ్‌లో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఆస్తి సంబంధిత కేసుల దర్యాప్తును ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఇసుక అక్రమ రవాణా, గుడుంబా, బియ్యం, నల్ల బెల్లం అక్రమ రవాణా వంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ భద్రతపై ప్రచార కార్యక్రమాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్హెచ్ఓలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో ఘనంగా 'అంబేద్కర్ మిషన్' నూతన కార్యాలయ ప్రారంభోత్సవం.







**•సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమిస్తాం: నిర్వాహకులు.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 14 ద్వారకా తిరుమల ప్రతినిధి.**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా, అణగారిన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ద్వారకా తిరుమలలో ఏర్పాటు చేసిన 'అంబేద్కర్ మిషన్' నూతన కార్యాలయం మంగళవారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సామాజిక న్యాయం మరియు సమానత్వ ఆశయాలను చాటిచెప్పేలా ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు, వారికి అవసరమైన అండగా నిలవడానికి ఈ కార్యాలయం ఒక కేంద్ర బిందువుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. "విద్య – సంఘటితం – పోరాటం" అనే బాబాసాహెబ్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించడం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి వేగంగా చేరవేయడం. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఉన్నత విద్య మరియు ఉపాధి అవకాశాలపై సరైన మార్గదర్శకత్వం అందించడం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు సామాజిక సంఘాల నాయకులు పాల్గొని బాబాసాహెబ్ స్ఫూర్తిని కొనియాడారు. కులరహిత, సమానత్వ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమ్మిలి నాగార్జున , వైస్ ప్రెసిడెంట్ మానుకొండ రాజశేఖర్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తాడేపల్లి రమేష్, సభ్యులు పి. మంగరాజు, మానుకొండ కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఆలగ రవికుమార్, బహుజనసేన వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబీ, మాల సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎరికిపాటి విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఆస్తి రాయించుకుని... తల్లిని రోడ్డుపై వదిలేసిన కూతురు!

**• కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వృద్ధురాలి ఆవేదన**

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 14 జులై :-**



కన్న కూతురే కడుపు కోత మిగిల్చింది. పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి, తల్లి పేరున ఉన్న ఆస్తిని రాయించుకుని, ఒంటిపై ఉన్న నగలను లాక్కుని నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై పడేసింది. ఈ అమానుష ఘటన అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో వెలుగుచూసింది. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో బాధితురాలు తన పెద్ద కుమార్తెతో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. బాధితురాలి కథనం మేరకు... రామసముద్రం మండలం గుంతలపేటకు చెందిన లక్ష్మమ్మకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె కర్ణాటకలో నివాసముంటుండగా, చిన్న కుమార్తె కళావతి స్థానికంగానే ఉంటోంది. కొద్దిరోజుల క్రితం చిన్న కుమార్తె కళావతి... తల్లి లక్ష్మమ్మకు పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి తీసుకువెళ్లింది. అనంతరం మోసపూరితంగా తల్లి పేరు మీద ఉన్న ఆస్తిని తన పేరిట రాయించుకుంది. అంతటితో ఆగకుండా వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారు నగలను సైతం లాక్కుని, ఇకపై నీకు నాకు ఎలాంటి సంబంధం లేదంటూ నిర్దాక్షిణ్యంగా ఇంటి నుంచి బయటకు గెంటేసింది. దీంతో దిక్కుతోచని స్థితిలో లక్ష్మమ్మ కర్ణాటకలో ఉంటున్న తన పెద్ద కుమార్తెకు సమాచారం అందించింది. తల్లి పరిస్థితిని చూసి చలించిపోయిన పెద్ద కుమార్తె, తన చెల్లెలు కళావతిని నిలదీయగా... "నాకు ఎలాంటి సంబంధం లేదు, ఎక్కడైనా చెప్పుకో పో" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చింది. కన్నకూతురు చేసిన మోసానికి, అన్యాయానికి వ్యతిరేకంగా తనకు న్యాయం చేయాలని, తన ఆస్తిని తనకు ఇప్పించాలని బాధితురాలు లక్ష్మమ్మ పెద్ద కుమార్తెతో కలిసి కలెక్టరేట్ వేదికగా కలెక్టర్‌ను వేడుకుంది.

## 783 మంది ఓటర్లకు పూర్తి అయిన 560 ఓటర్ల సర్ ఫామ్ లు

**•32 డెత్ , సిఫ్ట్, మ్యారేజ్, డబల్ పిలఫ్**

**జన సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 14**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పదవ వార్డులో మొత్తం 783 ఓటర్ల కు గాను 560 ఓటర్ల సర్ ఫామ్ లు 32 డెత్ , సిఫ్ట్, మ్యారేజ్, డబల్ ఫామ్స్ పూర్తి చేయడం జరిగిందని
బిఎల్ వో ఆంగన్ వాడీ ఉపాధ్యాయులు సుంకరి బాలనర్సమ్మ తెలిపారు సర్ ఫామ్స్ పూర్తి చేయని వారు ఈ నెల 18 వ తేదీ వరకు పూర్తి చేసి పదవ వార్డు లో 100 శాతం పూర్తి కావాడానికి సహాకరించాలని ఆమే కోరారు

## ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి :మంచిర్యాల







**•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 14,2026:**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగామంచిర్యాల జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ , ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్‌తో కలిసి హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామంలోని 123, 124, 125 నంబరు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీూలు)తో మాట్లాడి ఇంటింటి సర్వే, వివరాల నమోదు, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితత్వంతో నమోదు చేయడంతో పాటు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి





**వెల్దండ,జూలై,15(జనసముద్రం న్యూస్)**

వెల్దండ జులై 14 వెల్దండ మండల కేంద్రానికి చెందిన బయ్య జగదీష్ గుండెపోటుతో అకస్మాత్తుగా ఆదివారం మృతిచెందిన విషయాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి ద్వారా విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కోట్ర మాజీ సర్పంచ్ బాలస్వామి వెల్దండ మాజీ ఎంపీటీసీ జంగయ్య సింగల్ విండో వైస్ ఛైర్మన్ రాజేందర్ రెడ్డి యాదవ్ శ్రీనివాస్ చారి రాజు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 14, 2026: మంచిర్యాల**



జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ట్రైన్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# పింఛను ఇప్పించండి సారూ....

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై. 14.**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...గత వైఎస్సార్ సీపీలో వలె కొత్తగా సామాజిక పింఛన్లను ఇచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది. మండలంలోని విన్నకోటకు చెందిన గంజి మునికుమార్‌కు 80శాతం అంగ వైకల్యం ఉన్నా...రెండేళ్లగా ప్రభుత్వ పింఛను పెట్టుకుందామన్నా...అధికారులు ససేమిరా అంటున్నారు. 2024లో తన కాలును అనారోగ్యం రీత్యా...తొలగించారని బాధితుడు మునికుమార్ వాపోయారు. 80శాతం అంగ వైకల్యం మచిలీపట్నం సదరన్‌లో ధవపత్రం ఇచ్చినా...పింఛను మాత్రం ఇంతవరకు రాలేదన్నారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకుందామన్నా...దరఖాస్తు తీసుకునేందుకు సైట్ తెరుచుకోవలసిందేనని సాకులు చెబుతున్నారని వాపోయారు. అనాథగా ఒంటరి జీవితాన్ని సాగిస్తున్న తనకు ఆ పింఛనే దిక్కుగా మారిందని అంటున్నారు. తనకు పింఛను ఇప్పించవలసిందిగా మునికుమార్ కోరారు.

# పర్మిషన్ లేదు.. భయం లేదు: అక్రమ నిర్మాణాలకు అధికారుల పరోక్ష సహకారం?

**•చట్టం చుట్టమేనా?: అనుమతులు లేని బిల్డింగ్‌లపై పంచాయతీ అధికారుల ఉదాసీనత!లి**

(రాజుపాలెం)(. జన సముద్రం )(నాయక్ )

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామ పరిధిలో పిడుగురాళ్ల సత్తనపల్లి మధ్య హైవే పక్కనే ఐదు అంతస్తుల భారీ భవనం నిర్మాణం నిరంతరాయంగా కొనసాగుతుండటం రాజుపాలెం పరిసర ప్రాంతాల్లో తీవ్ర చర్చ అంశంగా మారింది హైవే పక్కన నిర్మితమవుతున్న ఈ భవనం అనుమతులతోనే నిర్మిస్తున్నారా? లేదా? అధికారుల కళ్ళముందే అక్రమ నిర్మాణం సాగుతుందా అనే ప్రశ్నలు స్థానికులను వెంటాడుతున్నాయి స్థానికుల కథనం ప్రకారం ఈ నిర్మాణానికి గ్రామపంచాయతీ పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పౌడ) నుంచి అవసరమైన అనుమతులు లేవని ఆరోపిస్తున్నారు అయినప్పటికీ నెలల తరబడి పనులు జోరుగా7 సాగుతున్న సంబంధిత అధికారులు నోటీసులు అందజేయడం తప్ప పనులు నిలిపివేయకపోవడం పై తీవ్ర అనుమానం తావిస్తుంది. సాధారణ ప్రజలు చిన్న ఇల్లు నిర్మించాలన్న అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది ఒక్క అడుగు నిబంధనలు అధికమించిన నోటీసులు కూల్చివేత హెచ్చరికలు తప్పవు అలాంటిది హైవే పక్కన ఐదు



అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్న అధికారుల

మౌనం పాటించడం వెనుక కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఈ నిర్మాణం అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తిదే అని ప్రచారం జరుగుతుంది అందుకే సంబంధిత శాఖలు చుచి చూడనట్టు వ్యవహరిస్తున్నాయా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి? చట్టం సామాన్యులకు మాత్రమే వర్తిస్తుందా? లేక అందరికీ సమానమా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో బలంగా వినిపిస్తుంది హైవే పక్కన నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని ఈ నిర్మాణంలో పాటించారా లేదా అన్న విషయంపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు సంబంధిత శాఖలు మౌనం విడకపోవడంతో అనుమానాలు మరింత7 బలపడుతున్నాయి అక్రమ నిర్మాణం పై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో హైవేలపై నిర్మాణాలు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు ఈ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయా? లేవా? ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణం జరుగుతుందా లేదా అనేది జిల్లా యంత్రాంగం రెవెన్యూ శాఖ పంచాయతీ అధికారులు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పౌడ సంయుక్తంగా సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# బంగారు కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి జీవనోపాధి...

**•మండలంలో పేదరికాన్ని రూపు మాపేందుకు మెయిల్ అధినేత క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి కుటుంబీకుల కషి...**

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ. ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూలై. 14.

గుడ్లవల్లేరు మండలంలో పేదరికాన్ని రూపు మాపేందుకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు కషి చేస్తున్నారు. భూ సమేత శ్రీ వేంకటేశ్వరుని దేవస్థానానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చినపుడు గుడ్లవల్లేరు మండలాన్ని పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్(పి--4) కింద దత్తత తీసుకోవాలని కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులను కోరారు. అందులో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బంగారు కుటుంబాలకు జీవనోపాధులు కల్పించి పేదరికం నుండి బయట పడేందుకు చేయూతను అందించాలని మెయిల్ సంస్థ వారు కషి చేస్తున్నారని కష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అంటున్నారు. మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పి--4 కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌ల సమీక్షా సమావేశంలో ఇటీవల జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలంలోని కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వారికి అప్పగించిన బంగారు కుటుంబాలలో ఎవరు ఎలా ఉన్నారనే దానిపై సమీక్షించారు. ఆయా కుటుంబాలకు ఏమి కావాలి అనే



అంశాలపై అభిప్రాయాలను సచివాలయాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, గుడివాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, గుడ్లవల్లేరు తహసిల్దారు లోక రాజు, ఎంపీడీవో ఇమ్రాన్, వెలుగు ఏపీఎం పాండురంగ ప్రసాద్, మెయిల్ ప్రాజెక్టు మేనేజర్ శివరామకష్ణ, శిక్షణ అధిపతి జిలాని, ఏపీ మాస్ ట్రైనర్ బలరాం, యువ నిపుణులు మణికంఠరావు, వీఆర్వో వేణుగోపాల స్వామి, పలువురు సిఆర్‌పిలు పని చేస్తున్నారు.

### ఏపీలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు...

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో పేదరికాన్ని నిర్మూలించే లక్ష్యంతో 'మార్గదర్శి -- బంగారు కుటుంబం' అనే పి--4 వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2026 నాటికి ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ పథకానికి సంబంధించిన ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని అత్యంత పేద కుటుంబాలను (సుమారు 15 నుండి 20 లక్షల కుటుంబాలు) గుర్తించి, వారిని 'బంగారు కుటుంబాలు'గా తీర్చిదిద్ది పేదరికం నుండి విముక్తి కల్పించడం. సమాజంలోని ఉన్నత స్థితిలో ఉన్నవారు లేదా స్వచ్ఛంద సంస్థలు ఒక పేద కుటుంబాన్ని దత్తత తీసుకుని, వారికి అవసరమైన సలహాలు, ఆర్థిక చేయూత మరియు మార్గదర్శకత్వం అందిస్తారు. ఆర్థికేతర సహాయం మరియు మార్గదర్శకత్వం అందించడం. నిర్దిష్ట ఆర్థిక అవసరాల కోసం నేరుగా నగదు సహాయం అందించడం. కార్పొరేట్ సంస్థలు గ్రామాలు లేదా మండలాలను దత్తత తీసుకుని అభివద్ధి చేయడం.

### కుప్పం దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కుప్పం నియోజకవర్గంలోని 250పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారికి ప్రభుత్వం నుండి అందుతున్న రేషన్ కార్డు, పెన్షన్ వంటి ఇతర సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోత ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2026 జూన్ నాటికి రాష్ట్రంలోని సుమారు 1.4కోట్ల కుటుంబాలకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా సంక్షేమ పథకాల అమలు మరింత పారదర్శకంగా మారుతుంది. ఈ కార్యక్రమం ద్వారా 2026 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వం కషి చేస్తోంది.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని శ్రీ శ్రీ శ్రీ కండేగలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొద్దిరోజుల క్రితం ముంబైలోని ప్రైవేట్ ఆసుపత్రిలో పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, ఆయన క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ ద్వారకాతిరుమల శ్రీ శ్రీ శ్రీ కండేగలమ్మ అమ్మవారి ఆలయంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డిగర్ల



సువర్ణ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ఈ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ... "రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆయన మళ్ళీ ఆరోగ్యవంతులై ప్రజల్లోకి రావాలని, నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ప్రముఖ దేవాలయాలు, మసీదులు మరియు చర్చిలలో జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తున్నాం. కార్యకర్తల ఆశీస్సులతో ఆయన త్వరలోనే తిరిగి ప్రజా క్షేత్రంలోకి అడుగుపెడతారు," అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు, వీర మహిళలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ నిర్వాహకులు చిలుకూరి ధర్మారావు, దొడ్డిగర్ల సువర్ణ రాజును మరియు ఇతర కీలక నాయకులను శాలువా కప్పి సత్కరించారు.

# అగ్ని ప్రమాద భద్రతపై అవగాహన....



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై. 14.

స్థానిక ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జే ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం అగ్ని ప్రమాద భద్రతపై అవగాహనా సదస్సును విద్యార్థులకు నిర్వహించారు. సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ వి.వి.డి.ప్రసాద్ 8, 9, 10వ తరగతుల విద్యార్థులను ఉద్దేశించి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. వివిధ రకాలైన అగ్ని ప్రమాదాలను గురించి చెబుతూ ప్రాణ రక్షణ తమ విధి, ప్రజల సేవే తమ లక్ష్యమని అన్నారు. ఒక కుటుంబంలో ఫైర్ అయిందంటే ఆ కుటుంబం ఆదరణ కోసం ఎదురుచూస్తుందని తెలిపారు. అదే విధంగా గ్యాస్ లీక్ అయినప్పుడు ప్రమాదం నుండి ఎలా బయటపడాలి, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రయోగ పూర్వకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ జి.వంశీకష్ణ, ఫైర్ మాన్ జి.ఫణి కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎ.కుంజుమన్, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎం.సత్యబాబు, పాఠశాల డైరెక్టర్ ఎన్. శ్రీనివాస మూర్తి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్నాడులో దారుణం

### ఇద్దరు పిల్లలను చంపి ఉరేసుకున్న తల్లి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 14;



ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. వినుకొండ మండలం విఠంరాజు పల్లిలో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆ తల్లి ఇంతటి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. విఠంరాజుపల్లికి చెందిన నక్కా భారతి(24)కు పాల వ్యాన్ డ్రైవర్ సునీల్ రెడ్డితో సుమారు ఏడేళ్ల క్రితం వివాహమైంది. వారికి తేజేష్ రెడ్డి (6), హేమనాథ నాగిరెడ్డి (4) ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సునీల్ రెడ్డి సోమవారం రాత్రి విధులకు వెళ్లిన తర్వాత భారతి తన ఇద్దరు కుమారులకు విషమిచ్చి చంపింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన భర్త చెడు వ్యసనాలకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై భార్యాభర్తలకు కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ క్రమంలోనే మనస్తాపంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అంగరంగ వైభవంగా

## నారాయణ విద్యాసంస్థల మేనేజర్ జన్మదిన వేడుకలు.





**హాజరైన అతిరథ మహారథులు , పట్టణ ప్రముఖులు, హాజరైన అధికారులు.**

నెల్లూరు, జులై 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి

దేశ విదేశాల్లోనే పేరు ఎన్నిక గల నారాయణ విద్యాసంస్థల మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను నెల్లూరు పట్టణంలో హరినాధపురం, ఎల్ఐసి కాలనీ నందు జరిగాయి. ఈ వేడుకలకు పట్టణంలోని అడుక్కడుకు పెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో ఆయన జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు, కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణంలోని అతిరథ మహార దులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సహా హాజరయ్యారు. ఈ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున బాణాసంచా, వచ్చిన అతిథులకు బాజీ భజంతరియాలతో, గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రక్తదానం నిర్వహించారు. ఆయనను వేద పండితులు ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. వచ్చిన అతిథులతో కొద్దిగా ట్రాఫిక్ కూడా ఏర్పడింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన మీద చూపిన ఆతరాభిమానాలకు కృతజ్ఞతలు చెబుతూ ఈ జన్మదిన వేడుకలు మరువలేని మరువలేనివి అన్నారు. తనకు దేవుడు ఆయురారోగ్యాలు ఇస్తే రాబోయే రోజుల్లో కూడా మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటాం అని ఆయన ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేశారు.

## శ్రీ శివ శంకర మహామాయ దేవాలయంలో విశేష పూజలు .





ఉప్పల్ జులై 15 జనసముద్రం దినపత్రిక:-

ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లోఅధిక జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పౌజి బలవంత చారి, శ్రీను,మధు,వెంకటరమణ చారి,చోల్లేటి ,శ్రీను,శ్రీధర చారి పాలేర్ల గోపి,పాలకూర్ష శ్రీను,మారోజు సత్యనారాయణ చారి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహా రెడ్డి,అభిరామ్,అనరెడ్డి వెంకట్ రెడ్డి,బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్,ముడుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,కొత్తకొండ రమేష్,మహేష్, జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి కుమార్ ,వెంకటయ్య,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్, బందరం లక్ష్మణ్ గౌడ్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,కోకలా రవికిరణ్,భవాని శంకర్,శ్రవణ్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం.




**పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి.**

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.

అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ సమావేశం మంగళవారం అత్యంత కీలకంగా జరిగింది. ఈ సమావేశంలో గోపాలపురం శాసనసభ్యులు , అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ



శాఖల పనితీరు, బడ్జెట్ కేటాయింపులు మరియు వ్యయాల పర్యవేక్షణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై, తమ శాఖలకు సంబంధించిన నివేదికలను కమిటీ ముందు ఉంచారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం మరియు పాలనాపరమైన అంశాల గురించి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఆరా తీశారు.రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా బడ్జెట్ నిధుల సద్వినియోగంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ప్రభుత్వ పరంగా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని, అవసరమైన చోట పారదర్శకతను పెంచాలని సభ్యులు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కమిటీలోని ఇతర సభ్యులు మరియు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పుంగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం

# ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర దుర్మరణం

**•మోసం చేసిన వారిపై మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించి బైకులో చిత్తూరుకు విధులకు వెళుతుండగారోడ్డు ప్రమాదం**

**•రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర మృతి చెందాడ లేక ప్రత్యర్థులు పథకం ప్రకారం ఏమైనా చంపేశారా అన్నది పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది**

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 14 జులై :

అన్నమయ్య జిల్లా పుంగనూరులో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఢీకొని ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర దుర్మరణం చెందాడు. మదనపల్లె రామిరెడ్డిగారిపల్లె శివారులో 2023లో ఇంటి స్థలం కొన్న దేవేంద్రకు తరిగొండ శ్రీనివాసులు రెడ్డి, నారాయణ రెడ్డి, సుధాకర్ లు మోసం చేయడంతో తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించాడు. చిత్తూరు ఎంపీడియల్ డిస్టలారీలో విధులకు వెళ తుండగా టోల్ గేట్ వద్ద గుర్తు తెలియని వాహణం ఢీకొని మృతి చెందాడు. మృతిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# సెంట్రల్ మినిస్టర్‌గా నీకు పాలనపై అవగాహన లేదు బండి సంజయ్.

- చేతనైతే డ్యామ్ సేఫ్టీ అధికారులతో సీఎం, ప్రతిపక్షాల సమావేశం ఏర్పాటు చేయించు
- తుంగతుర్తి వ్యవహారంపై పీసీసీ నివేదిక ఈ నెల 18 లేదా 20లోపు ఇస్తాం

కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ పాలనపై ఆయనకు కనీస అవగాహన లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించినట్లుగా చేతనైతే డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులతో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతలు, సంబంధిత అధికారుల సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డైలాగులు చెప్పడం కంటే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం ఆయన



మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర జలవనరుల శాఖ బీజేపీ ప్రభుత్వ పరిధిలోనే ఉందని, పదేళ్ల పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ కలిసి పాలన సాగించాయని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావాలంటే డ్యామ్ సేఫ్టీ అధికారులతో సమావేశం నిర్వహించాలని అన్నారు.

హరీష్ రావుకు పట్టిన రాజకీయ రోగమే ఇప్పుడు బండి సంజయ్‌కూ పట్టిందని జగ్గారెడ్డి విమర్శించారు. అవగాహన లేకుండానే ఆయన కేంద్ర మంత్రి అయ్యారని, ప్రధాని నరేంద్ర మోదీ తగిన శిక్షణ ఇవ్వకుండానే మంత్రి పదవి ఇచ్చారని ఎద్దేవా చేశారు.

**తుంగతుర్తి నివేదికకు మరికొంత సమయం**

తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై పీసీసీకి సమర్పించాల్సిన నివేదికను వాయిదా వేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఈ నెల 18 లేదా 20 తేదీలోపు నివేదిక అందజేస్తామని చెప్పారు.తుంగతుర్తి నియోజకవర్గంలో రెండ్రోజుల పాటు పార్టీ నాయకుల అభిప్రాయాలు సేకరించామని, ఈ రోజు సాయంత్రం నివేదిక ఇవ్వాలని భావించినప్పటికీ ఇన్‌చార్జి మంత్రి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అభిప్రాయాలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. అందరి అభిప్రాయాలను సమన్వయం చేసి పార్టీ బలోపేతానికి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని, వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# “సర్” ప్రక్రియ గడువును పెంచడం

## శుభ పరిణామం : నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 14;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల కమీషన్ “సర్” ప్రక్రియ గడువును జూలై 24వ తేదీ వరకు అంటే మరో పది రోజుల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం శుభ పరిణామం అని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ నిర్ణయంతో సర్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమీషన్ కు శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# భోగారంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ‘ఎస్ఐఆర్’ పరిశీలన!

- డివిజన్ ప్రెసిడెంట్ ఎల్లసాని భూమయ్య యాదవ్ నేతృత్వంలో క్షేత్రస్థాయి పర్యటన

నాగారం డివిజన్ పరిధిలోని భోగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐఆర్ పరిశీలన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ సారథ్యంలో పార్టీ శ్రేణులు ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నాయి. కలిసికట్టుగా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు: గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, ఉత్సాహవంతులైన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు వీరే:
పరిగ మైపాల్ రెడ్డి, నల్లోల కుమార్, రాంపల్లి మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ గండి ఓం ప్రకాష్ గౌడ్,ఎల్లసాని



బాలరాజ్ యాదవ్, దొడ్డి బాలనరసింహ, పొట్ట పరమేష్, గండి శ్రీధర్ గౌడ్, గండి శ్రీశైలం గౌడ్,
వొంటేరు సోమిరెడ్డి, నక్కిరెడ్డి భాస్కర్ రెడ్డి, అరిగ శ్రీశైలం, అరిగ శ్రీకాంత్, చీర గణేష్, రేగు అశోక్ తదితరులు.
కృతజ్ఞతలు తెలిపిన భూమయ్య యాదవ్: ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ మాట్లాడుతూ..



పార్టీ పిలుపు అందుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తరలివచ్చిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకు పేరుపేరునా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లోనూ ఇదే ఐక్యతతో ప్రజా సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిటిఎం వద్ద గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, 14 జులై :-**



మదనపల్లె మండలంలోని సిటిఎం రేగంటివారిపల్లి రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని వేలాడుతూన్న మృత దేహాన్ని మంగళవారం ఉదయం స్థానికులు గుర్తించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సీఐ కళా వెంకటరమణ ఆదేశాలతో ఎస్సై చంద్రమోహన్ సిటిఎంకు సిబ్బందితో వెళ్లి మృత దేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఎవరనేది ఇంకా తెలియ రాలేదు కాగా పంచనామా అనంతరం, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖరీఫ్ పంటల బీమాపై రైతులకు అవగాహన.. బోగోలు,

## మొహిద్దీనపురంలో ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం

**అర్ధవీడు, జూలై 14 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలోని మొహిద్దీనపురం మరియు బోగోలు గ్రామాల్లో మంగళవారం “పొలం పిలుస్తుంది” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ రైతులకు ఖరీఫ్-2026 పంటల బీమా పథకంపై అవగాహన కల్పించారు.





ఆయన మాట్లాడుతూ ఖరీఫ్-2026 సీజన్‌కు మార్కాపురం జిల్లాలో వాతావరణ, దిగుబడి ఆధారిత పంటలకు బీమా అమలులో ఉందన్నారు. దిగుబడి ఆధారిత పంటల కింద వరికి ఎకరానికి రూ.870, కందికి రూ.435, సజ్జకు రూ.158, మిరపకు రూ.4,553, నువ్వులకు రూ.182 బీమా ప్రీమియంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పంటలకు జూలై 31 వరకు బీమా చేసుకునే అవకాశం ఉందన్నారు.
వాతావరణ ఆధారిత పంటలలో పత్తి పంటకు ఎకరానికి రూ.2,125 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, పత్తి పంట బీమాకు జూలై 15 చివరి తేదీ అని పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్, ఈ-కేవైసీ పూర్తి చేసిన వివరాలు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్‌తో సమీపంలోని మీ సేవ కేంద్రాలను సంప్రదించి గడువులోగా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వీఏఏ అస్మత్తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

- తపస్ జిల్లా ధర్నాలోఅధ్యక్షులు నరసింహ




అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రాంత సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా రవీందర్‌రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం వివేకానంద పార్క్ వద్ద జిల్లా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రభుత్వంఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. పి ఆర్ సి ప్రకటించాలని, 6డిఏ లు విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలుపరచాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేజీబీవీలకు ఎంటిఎస్ అమలుపలుచాలని, మిగతా రాష్ట్రాలలో మాదిరి డిఎస్సీ 2003 వారికి వెంటనే పాత పెన్షన్ ఇవ్వాలని,317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, డీఎస్సీ 2008 స్పెషల్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలనిఈ ధర్నాలో డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ గారికి సంఘ సభ్యులు కలిసి వినతి పత్రం అందించారు. ఆకర్షణీయంగా నేను సైతం ఫోటో పాయింట్ ఉపాధ్యాయ సమస్యలతో కూడిన నేను సైతం ఫోటో పాయింట్ ధర్నా స్థలం వద్ద ఏర్పాటు చేశారు.అక్కడ ఉపాధ్యాయులు ఫోటోలు దిగడానికి ఎంతో ఆసక్తికరపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమీ కమిటీ కన్వీనర్ గుంపు బాలరాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, తపస్ జిల్లా నాయకులు, 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, అంబరీష్, సురేష్, నర్సింలు, రమేష్, వెంకటరాములు, రవీందర్, నగేష్,సురేష్ బాబు, వసంత్ కుమార్, బాబు రెడ్డి, రాఘవేంద్ర, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు శివకుమార్, రాజశేఖర్ కేజీబీవీ ఉపాధ్యాయులతో పాటుఈ ధర్నాలో 375 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినకుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి

- భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించిన జగ్గారెడ్డి
- పోచయ్యకు శాలువా కప్పి సన్మానించిన జగ్గారెడ్డి.





కుంగ్ ఫూ కరాటే కటాలో అద్భుతమైన ప్రదర్శన చూపినందుకు, కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించినందుకు 1,212 బృందానికి గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ ప్రదర్శన జరిగింది. మూడు రోజుల క్రితం అధికారికంగా రికార్డును ధృవీకరిస్తూ సర్టిఫికెట్లను లండన్ నుంచి పంపించారు. ఈ ప్రదర్శనలో సంగారెడ్డి జిల్లాకు చెందిన కుంగ్ ఫు మాస్టర్ పోచయ్య తో పాటు అతని శిష్య బృంద సభ్యులు పాల్గొన్నారు. కుంగ్ ఫూ క్రీడకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలిసారిగా పోచయ్య బృందం ఈ అరుదైన ఘనతను సాధించింది. గతంలో ఉన్న ప్రపంచ రికార్డు వీరు బద్దలు కొట్టారు. గతంలో గంటలో 600 మంది కలిసి 30 30 సార్లు కటా ప్రదర్శించారు. ప్రస్తుతం బృందం కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని పోచయ్య కలిశారు. తాము నెలకొల్పిన రికార్డు గురించి ఆయనకు వివరించారు. అభినందించు ఈ విషయమై సంతోషం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి, పోచయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

# నేడు శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 14;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 15.7.2026 బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో స్వామి వివేకనంద ధ్యాన మందిరంలో ప్రభుత్వం అందజేసే అంగన్ వాడీలకు ఇండక్షన్ స్టవ్ మరియు వంట సామాన్ల పంపిణీ కార్యక్రమంలో, మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల మండలం, కొప్పునూరు గ్రామానికి చెందిన వర్రె తిరపతయ్య మనమరాలి పట్టు వస్త్రాల బహూకరణ కార్యక్రమంలో పాల్గొంటారని శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పూజలు





**నర్సాపురం జులై 14 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం చిట్టవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని తిరిగి మరల త్వరగా ప్రజాసేవ చేసుకునే అవకాశం స్వామి వారు కల్పించాలని ఆంజనేయస్వామి వారికి మరియు విఘ్నేశ్వర స్వామి వారికి స్థానిక నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కూటమినాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జన సైనికుడికి అండగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





**నర్సాపురం జులై 14 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త పోలిశెట్టి యోగేంద్ర మురళి రోడ్డు ప్రమాదంలో దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ వెంటనే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యోగేంద్ర మురళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే తమకు ముఖ్యమని పేర్కొంటూ, ఎలాంటి పరిస్థితుల్లోనైనా పార్టీ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# డయల్ యువర్ ఎస్.ఈ. కార్యక్రమానికి 12 ఫిర్యాదులు



**నెల్లూరు, జులై 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు విద్యుత్ భవన్, నెల్లూరు నందు నిర్వహించిన డయల్ యువర్ ఎస్.ఈ. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 12 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్‌శాఖసూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు.

ఈ ఫిర్యాదులు ముఖ్యంగా సోలార్ సబ్సిడీ,విద్యుత్ అంతరాయం, లో వోల్టేజ్ సమస్యలు, పోల్ షిఫ్టింగ్,ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలని, వ్యవసాయ నూతన సర్వీసులు తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు.

వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి మంగళవారం “డయల్ యువర్ ఎస్.ఈ.” కార్యక్రమం నిర్వహించబడుతున్నదని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర,అసిస్టెంట్ ఇంజనీర్లు నరసింహరావు, తిరుపతయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# బుచ్చి రెడ్డిపాలెం సీఐ గా శివరామ కృష్ణారెడ్డి.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ.

**నెల్లూరు, జులై 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ఇన్స్పెక్టర్గాశివరామకృష్ణారెడ్డి నేడుబాధ్యతలుస్వీకరించారు.

ఈసందర్భంగాపో లీ సుకార్యాలయసిబ్బందిఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇప్పటి వరకు సీఐగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావును వీఆర్‌కుబదిలీచేసిననేపథ్యంలో,శివరామకృష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాలు,జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లసూచనల మేరకుబుచ్చిరెడ్డిపాలెంసర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

పట్టణంలో ప్రధానంగాఉన్న ట్రాఫిక్సమస్యలపరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపడతామనిచెప్పారు. చిన్నారులు,మహిళలపై వేధింపులు లేదా నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణకుఅత్యంతప్రాధాన్యత ఇస్తామని,ప్రజలు పోలీసు శాఖకుఅన్నివిధాలాసహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్“ ప్రోగ్రాం ను 3 నెలలు పొడిగించాలని తహసీల్దార్

## డి.వరప్రసాద్ కి వినతిపత్రం అందజేసిన వడ్డె. మధుసూదనరావు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,దుర్గి, జూలై 14;**

ఆంధ్రప్రదేశ్ లో మంగళవారం తో ముగియనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను 3నెలల పాటు పొడిగించాలని, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా, పార్టీ లకు అతీతంగా, పారదర్శకంగా జరపాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా, చర్యలు తీసుకొని, “సర్“ లోపాలను సరిదిద్దాలని, ఓటు ఉన్న ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కును కోల్పోకుండా, రాష్ట్ర ఎన్నికల సంఘం కాపాడాలని కోరుతూ దళిత బహుజన ఫ్రంట్ (డీబిఎఫ్), పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు దుర్గి మండల తహసీల్దార్ డి.వరప్రసాద్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

# వెంప పెద్దగురువు రహదారి పనులు వేగవంతం

**భీమవరం జులై 14 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చొరవతో వేగవంతమైన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణపనులు వెంప పలవపాలెం నుంచి పెద్దగురువు వరకు సుమారు సీసీ రోడ్డు 270 మీటర్ల పొడవు, తారురోడ్డు 2.070 మీటర్లు ఎం డి ఆర్ ప్లాన్ నిధులు 2.80 రెండు కోట్ల 80 లక్షల నిధులతో నాణ్యతతో కూడిన రెండు పొరల రహదారి నిర్మాణ పనులు సరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను ఆర్ అండ్ బి డి ఈ పివి రామరాజు రహదారి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత అధికారులతో సమన్వయం చేయడంతో పనులు వేగవంతమయ్యాయి.

ఈ రహదారి పూర్తయితే మొగల్తూరు ముత్యాలపల్లి వెంప మీదుగా భీమవరం పట్టణానికి వివిధ అవసరాల నిమిత్తమై ప్రయాణించే గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించుకునే వారికి ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఏళ్లుగా దెబ్బతిన్న రహదారి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికులు ప్రస్తుతం పనులు వేగంగా సాగుతుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అధికారులు తెలిపారు.

# 40 వ సంవత్సరం నుండి 60 వ సంవత్సరం వరకు ఆరోగ్యం విషయంలో

## చాల జాగ్రత్తగా ఉండాలి : డాక్టర్ ఆర్ .శ్రీనివాస్ సలహాలు

**(జన సముద్రం )(రాజుపాలెం) (నాయక్)**



లేదంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు మనల్ని చుట్టి ముడుతాయి

40 దాటేక మన జీర్ణ వ్యవస్థ కొంచెం మందగిస్తుంది దానివలన సరైన అరుగుదల లేకపోవడంతో గ్యాస్ మలబద్ధకం జీర్ణ వ్యవస్థకు సంబంధించిన రోగాలు వస్తాయి

అంతేకాకుండా వయస్సు పెరిగే కొద్ది కంటి సమస్యలు

బిపి షుగర్ కీళ్ల నొప్పులు నడుమ వెన్ను పూస బాధలు ఇలా రక రకాల రోగాలు మనల్ని వేదిస్తాయి

ఈ సమయంలోనే మనం ధైర్యం గా ఉండాలి లేదంటే వయస్సుతో పాటు ఈ బాధలు మన శరీరాన్ని మనస్సు ను ఇంకా కృంగదిస్తాయి.

ఒకప్పుడు కొన్ని వ్యాధులు బీపీ సుగర్ గుండె నొప్పి ఆస్తమా ఇలాంటి కొన్ని వ్యాధులు వంశపారంపర్యంగా వచ్చేవి కానీ ఇప్పుడు మారిన జీవన శైలి అలవాట్లు వల్ల మనం ఎంత జాగ్రత్తగా వున్నా ఏదొ ఒక జబ్బు వచ్చేస్తుంది

మనకు వృధ్యాపం వచ్చేసరికి మనం ఎన్ని మందులు వాడినా ఏదో ఒక రోగం తో మంచం ఎక్కడం ఎలాగూ తప్పదు

అంతవరకు మనం ఆరోగ్యంగా ఎలా ఉండాలో ఎలా కాపాడుకోవాలో చెపుతాను

మీ రోజువారి దినచర్య లో ఉదయాన్నే లేవడం అలవాటు చేసుకోవాలి

ఉదయం లేచిన వెంటనే ఒక లీటర్ నీళ్లు తప్పని సరిగా తాగాలి

తేలికపాటి వ్యాయమాలు వాకింగ్ చెయ్యాలి

టి కాఫీలు తగ్గించి రాగి జావా తాగండి

మీ భోజనంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేవి తినండి

భోజనంలో పెరుగు తీసుకోకుండా ఎక్కువగా మజ్జిగ తీసుకోవలెను

ఈ వయస్సులో అరుగుదల తక్కువగా ఉంటుంది కనుక నాన్ వేజ్ తగ్గించండి

రాత్రుళ్ళు తొందరగా భోజనం ముగించండి

రాత్రి పూట తేలికగా జీర్ణం అయ్యే ఆహారం లిమిట్ గా తినండి

తిన్నా వెంటనే పడుకోకుండా ఓ అరగంటపాటు అటు ఇటు తిరగండి

ఆయా కాలంలో దొరికే ఫ్రూట్స్ తినండి ఆరోగ్యానికి మంచిది

మనస్సు ఎప్పుడూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంచుకోవాలి

బాధలు బెంగలు ఏవేవో మీకు ఉన్న సమస్యలు కోసం ఆలోచిస్తూ మనసు పాడు చేసుకోవద్దు

మీ మనస్సు బాగుంటేనే మీ ఆరోగ్యం బాగుంటుంది అని గ్రహించాలి

మీకు ఏద్దైనా చెడు వ్యసనాలు ఉంటే సిగరెట్, మందు, ఇలాంటివి మానేస్తే మంచిది చాలా జబ్బులు వీటి వల్లే వస్తాయి మీరు ఎక్కువ కాలం బ్రతకాలి అనుకుంటే వీటి జోలికి మాత్రం అస్సలు వెళ్లకూడదు

కనీసం అరునెలలకు ఒకసారైనా బీపీ సుగర్, గుండె చెక్ చేయించుకోవాలి

అంతకు ముందే మీకేమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన మందులు క్రమం తప్పకుండా వాడుతూ ఉండాలి

ఇవన్నీ మీరు జీవితాంతం పాటిస్తే ఏ రోగం మన దగ్గరకు రాదు బ్రతికినంతకాలం సంతోషంగా హాయిగా గడిపేయగలము

అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరుచు చున్నాడు

# పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని సుబ్రహ్మేశ్వర స్వామివారికి పూజలు

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించాలి:ఎమ్మెల్యే అంజిబాబు







**భీమవరం జులై 14 జనసముద్రం**

భుజం శస్త్రచికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కోరుకుంటున్నామని అన్నారు.

భీమవరం శ్రీరాంపురంలోని సుబ్బారాయుడు గుడిలోని సుబ్రహ్మణ్య స్వామివారికి మంగళవారం జనసేన శ్రేణులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవను కొనసాగించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి పవన్ కళ్యాణ్ పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళాలు, ఆలయ ఈవో, అర్చకులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే సైన్స్ యాత్రల లక్ష్యం.

**నెల్లూరు, జులై 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి**




వింజమూరు,డాక్టర్ జి. విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా విద్యార్థుల సైన్స్ యాత్ర వింజమూరు జడ్పీహెచ్ఎస్ ( జడ్.పి.హెచ్.ఎస్ ) ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ విద్యార్థుల సైన్స్ యాత్ర బస్సుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తత్వం మరియు సైన్స్ విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి సైన్స్ యాత్రలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పాఠ్యపుస్తకాలలో చదివే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించేలా విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సైన్స్ యాత్రలో భాగంగా విద్యార్థులు ముందుగా జిల్లా సైన్స్ సెంటర్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు మరియు విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించిశాస్త్రవిజ్ఞానాన్నిపెంపొందించుకోనున్నారు . అనంతరం జిల్లా మ్యూజియంను సందర్శించి చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన విశేషాలను తెలుసుకుంటారు. తర్వాత సర్ సి.వి. రామన్ సైన్స్ సెంటర్ కు వెళ్లి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు మరియు వివిధ సైన్స్ అంశాలపై అవగాహన పెంపొందించుకొని సాయంత్రం తిరిగి వింజమూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చేరుకుంటారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు డాక్టర్ జి. విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జూలై 14: జన సముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీ (గురువారం) ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమం ఈనెల 16వ తేదీ ఉదయం 11.00 గంటలకు నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల అధిపతులు తమ శాఖలలోని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు ఈ విషయాన్ని తెలియజేసి, ఉద్యోగులు తమ వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సమక్షంలో సమర్పించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అలాగే, అన్ని శాఖల అధిపతులు గతంలో ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికలతో ఈనెల 16వ తేదీ ఉదయం 11.00 గంటలకు తిక్కన ప్రాంగణంలో నిర్వహించే ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే జూలకంటి భూ కబ్జాలను ప్రోత్సహించడు :

### నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, జూలై 14;**

ఇటీవల తాళ్ళపల్లి గ్రామంలో జరిగిన భూ కబ్జా వ్యవహారం పై అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి స్పందించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి భూకబ్జా వ్యవహారాలను సహించే వ్యక్తి కాదు. ఆయనకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయన పది మందికి సహాయం, దానం చేసే వ్యక్తే కానీ ఇలాంటి వాటికి పాల్పడే వ్యక్తి మాత్రం కాదన్నారు. ఇది ఎవరి ప్రోత్సాహంతో జరిగిందో, దీని వెనుక ఎవరున్నారో నిజనిజాలు త్వరలోనే బయటకు వస్తాయని శివారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా అరికట్టాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.



**నవులూరి శివారెడ్డి,**
**అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.**

## అప్పిలేపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం.



**కుందుర్పి, జూలై 14 (జనసముద్రం న్యూస్):**

మండల పరిధిలోని అప్పిలేపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్‌కు సంబంధించిన ప్రత్యేక సేవలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సేవలు వరుసగా నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉండనున్నట్లు సచివాలయ అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఆధార్ కార్డులో పేరు మార్పు, చిరునామా (అడ్రస్) మార్పు, జనన తేదీ (డేట్ ఆఫ్ బర్త్) సవరణ, ఇతర వ్యక్తిగత వివరాల అప్డేట్‌తో పాటు వివిధ ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు అందించనున్నారు.

ఆధార్ వివరాల్లో మార్పులు చేయించుకోవాల్సిన వారు అవసరమైన సంబంధిత పత్రాలతో గ్రామ సచివాలయాన్ని సందర్శించి సేవలను పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రజలకు సమీపంలోనే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయం, ప్రయాణ ఖర్చు ఆదా అవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో తహసిల్దార్ కృషి అభినందనీయం.

### ద్వారకాతిరుమల తహసిల్దార్ జి.వి. సుబ్బారావును సత్కరించిన జనసేన నాయకులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఎస్సీ స్మశాన వాటిక దారి సమస్యను, తన కృషి పట్టుదలతో పరిష్కరించిన మండల రెవెన్యూ అధికారి జి.వి. సుబ్బారావును జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పాల్గొని, తహసిల్దార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ... "పి.కన్నాపురం ఎస్సీ స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక స్థానికులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై తహసిల్దార్ సుబ్బారావు ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక రైతులను ఒప్పించడంలో చూపిన చొరవ అభినందనీయం. ఆయన నిరంతర కృషి వల్లే సమస్య పరిష్కారమై దారి సుగమమైంది" అని కొనియాడారు. కేవలం స్మశాన వాటిక సమస్యే కాకుండా, మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర రెవెన్యూ సమస్యలపై వినతి పత్రాలు అందజేసినప్పుడు, తహసిల్దార్ వెంటనే స్పందిస్తూ సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు ఇలాంటి సానుకూల దృక్పథంతో వ్యవహరించడం అభినందనీయమని సువర్ణ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ముడిగా వీరభద్ర పోతయ్య

**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం జూలై 14.**



గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గంగారం మండలం భావురుగోండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ముడిగా వీరభద్ర పోతయ్య ను నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమా మురళి నాయక్ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం ఈ నియామకాన్ని చేపట్టినట్లు జిల్లా పార్టీ వర్గాలు తెలిపాయి. నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన ముడిగ వీరభద్ర పోతయ్య కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాల నుండి వివిధ హోదాలలో సేవలందిస్తున్నారు గ్రామ కమిటీ అధ్యక్షులుగా. గంగారం మండల వైస్ ఎంపీపీగా. కూడా సేవలందించారు. ప్రస్తుత బావురుగొండ గ్రామ సర్పంచ్ గా ఉన్నారు. ముడిగ వీరభద్ర పోతయ్య కుమారుడు ముడిగ విజయ్ కుమార్ గంగారం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ప్రస్తుతం వార్డ్ నెంబర్ గా ఉన్నారు.తనపై నమ్మకంతో మండల బాధ్యతలను అప్పగించిన పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి వర్యులు సీతక్క జిల్లా అధ్యక్షులు ఉమా మురళి నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంగారం మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలపై పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తల అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నియామకం పట్ల గంగారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ముడిగా వీరభద్ర పోతయ్య గంగారం మండల ప్రజలకు సుపరిచితురాలు కావడంతో పార్టీని ప్రతి కార్యకర్తను కలుపుకొని పోయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తోడ్పడుతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా నారాయణ విద్యాసంస్థల మేనేజర్ జన్మదిన వేడుకలు.

### హాజరైన అతిరథ మహారథులు , పట్టణ ప్రముఖులు, హాజరైన అధికారులు.







**నెల్లూరు, జులై 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

దేశ విదేశాల్లోనే పేరు ఎన్నిక గల నారాయణ విద్యాసంస్థల మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను నెల్లూరు పట్టణంలో హరినాధపురం, ఎల్ఐసి కాలనీ నందు జరిగాయి. ఈ వేడుకలకు పట్టణంలోని అడుక్కడుకు పెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో ఆయన జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు, కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణంలోని అతిరథ మహార దులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సహా హాజరయ్యారు. ఈ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున బాణాసంచా,వచ్చినఅతిథులకుబాజీభజంతరియాల తో, గజమాలలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రక్తదానం నిర్వహించారు. ఆయనను వేద పండితులు ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. వచ్చిన అతిథులతో కొద్దిగా ట్రాఫిక్ కూడా ఏర్పడింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన మీద చూపిన ఆతరాభిమానాలకు కృతజ్ఞతలు చెబుతూ ఈ జన్మదిన వేడుకలు మరువలేని మరువలేనివి అన్నారు. తనకు దేవుడు ఆయురారోగ్యాలు ఇస్తే రాబోయే రోజుల్లో కూడా మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటాం అని ఆయన ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేశారు.

## ఉద్యోగులుఉపాధ్యాయ ఐఆర్‌పై జూలై 21న జేఎసి సమావేశం

### ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ





**రాయచోటి జనసముద్రం న్యూస్ , జులై14**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21న నిర్వహించనున్న ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (జె ఎస్ సి) సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీ యుఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ అమలు చేయడంతో పాటు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, 2022 నుంచి చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఇతర పెండింగ్ బకాయిలన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని కోరారు.

అదేవిధంగా, నూతన జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగులవిభజన పూర్తికాకముందే ఉపాధ్యాయులకు తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు కోసం ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జూలై 21న జరిగే జేఎస్సీ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకోకపోతే, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ఎస్. బాలాజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేడు అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన , ఉపాధ్యాయులతో సమావేశమై క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంఘం తరఫున ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, మధుమతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూషణం, జిల్లా గౌరవాధ్యక్షులు పరుశు రాం, జిల్లా కార్యదర్శి బాలాజీ, రాయచోటి మండల అధ్యక్షులు నాగేంద్ర బాబు, మండల అధ్యక్షులు శ్రీనివాసులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

